# మనం

## కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

సోమవారం | 10 | జూలై | 2023 | పేజీలు : 5






# సమస్యలను తట్టుకోలేక....

# ఇంటి బాట పట్టిన కస్తూర్బా విద్యార్థినులు

- సీనియర్ల ర్యాగింగ్ ఓ వైపు.. కనీస వసతుల కరవు మరోవైపు...

- చదువు కొనసాగించేందుకు విద్యార్థినుల నరక యాతన

కరీంనగర్ బ్యూరో, జులై 9 (మనం న్యూస్)ః నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు ఏర్పాటు చేస్తోన్న విద్యాలయాలు ఆశించిన లక్ష్యాన్ని చేరడం లేదు. కనీస వసతుల కరవు, నాసిరకమైన ఆహారానికి తోడు, సీనియర్ల ర్యాగింగ్‌లు వెరసీ చదువు ముందుకు సాగించడం కష్టంగా మారి విద్యార్థినులు ఇంటి బాటపడుతున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సప్తగిరికాలనీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని విద్యార్థినులు అక్కడ నెలకొన్న సమస్యల కారణంగా చదువులను అర్ధాంతరంగా నిలిపివేసి ఇంటి బాటపడుతున్నారు. ఇప్పటికే పలువురు ఇండ్లకు చేరుకోగా, మరికొంత మంది విద్యార్థినులు టిసిలు ఇవ్వాలని కోరుతూ దరఖాస్తులు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఎంతో సదాశయంతో ప్రారంభించిన కస్తూర్బా గాంధీ విద్యాలయాలు నేడు నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా మారాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సకల సౌకర్యాలు కల్పించాల్సిన ఈ విద్యాలయంలో తెల్లవారుజాము 2 గంటల నుండే తాము రోజువారి జీవితాన్ని ప్రారంభించాల్సిన దుస్థితి తయారైందంటూ విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెల్లవారు జామున 2 గంటల ప్రాంతంలో నిద్ర లేచి స్నానం చేయాల్సి ఉంటుందని, నాలుగు గంటలు దాటిందంటే నీటికి కటకట ఏర్పడుతుందని వాపోతున్నారు. ఉదయం 4 గంటల తరువాత లేచిన స్టూడెంట్స్ కు నీరందదని దీంతో ఆ రోజు వారు స్నానం చేసే అవకాశం కూడా ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఆహారంలో పురుగులు వస్తున్నాయని, బోధకులకు మాత్రం వేరుగా భోజనాలు ఏర్పాటు చేసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. సీనియర్స్ చేస్తోన్న ర్యాగింగ్ వల్ల ఇక్కడ ఉండాలంటేనే భయంగా ఉంటోందని ఒక విద్యార్థిని కన్నీళ్ల పర్యంతమైంది. విద్యార్థుల ఆలనా పాలనా సరిగా లేకపోవడంతో ఇప్పటికే కొంతమంది స్టూడెంట్స్ తమకు టీసీలు ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నామని అవి ఇస్తే తాము వేరే చోటకు వెళ్లి చదువుకుంటామని వేడుకున్నామని వివరించారు. ఒకరిద్దరుస్టూడెంట్స్ శనివారం రాత్రి అక్కడి పరిస్థితులను తట్టుకోలేక కంపౌండ్ వాల్ దూకి మరీ ఇంటికి వెళ్లిపోయినట్లు ప్రచారం జరుగుతోంది. విద్యాలయంలో బోధన సిబ్బంది తీరు పట్ల కూడా అనేక విమర్శలు వ్యక్తమవుతున్నాయి. టీచింగ్ ఫ్యాకల్టీకి చెందిన కొంతమంది తరగతులు నిర్వహించాల్సిన సమయంలో వీడియో కాల్స్ మాట్లాడుకుంటూ టైంపాస్ చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. కస్తూర్బా విద్యాలయంలో విద్యార్థులు తిరిగి వెళ్లిపోతున్న సమాచారం అందుకున్న విద్యాశాఖ అధికారులు విద్యార్థులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసిన పేరెంట్స్ మాత్రం అక్కడ ఉంచేదే లేదని తేటతెల్లం చేసి తమ పిల్లల లగేజీతో సహా తీసుకెళ్లడం గమనార్హం.

# సల్లంగా సూడు తల్లీ...

### పోచమ్మతల్లి బోనమెత్తిన చిన్నారి సుంక సహస్ర



సుల్తానాబాద్,జులై 09 (మనం న్యూస్): ఆషాడమాసాన్ని పురస్కరించుకొని ఎలిగేడు మండలంలోని నర్సాపూర్ గ్రామంలో చిన్నారి సుంక సహస్ర పోచమ్మ తల్లి బోనమెత్తి అమ్మవారికి తీర్థప్రసాదాలు, నైవేద్యం సమర్పించారు. సుంక సహస్ర గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా, అయురారోగ్యాలతో, సుఖ సంతోషా లతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నా నని తెలిపారు. సీనియర్ జర్నలిస్టు, టీడబ్ల్యుజేఎఫ్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి సుంక మహేష్ కూతురు సుంక సహస్ర ప్రతి ఏడాది అమ్మవారికి బోనమెత్తి వేడుకుంటారు. ఊరు,వాడ, సల్లంగ సూడు తల్లీ.. అంటూ ఊరంతా చల్లగా, పాడిపంటలు సంవృద్ధిగా పండా లని, అందరూ ఆరోగ్యంగ ఉండాలని పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించి కోరుకున్నారు. ఈకార్యక్రమంలో సత్యమ్మ, వాసవి, సాయి సత్యక్, శ్యాం,రమ్య, రుత్విక్ సాయిలతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

### డబుల్ బెడ్‌రూంల వద్ద నిరసనకు యత్నించిన

# కాంగ్రెస్ నాయకుల అరెస్టు

### పొన్నం హౌస్ అరెస్టు.. కవ్వంపల్లి, కోమటిరెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



కరీంనగర్, జులై 9 (మనం న్యూస్)ః నగర ప్రజల కోసం కేటాయించిన ఆరువందల డబుల్ బెడ్ రూం ప్లాట్ల నిర్మాణాలను పూర్తి చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని పేర్కొంటూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించ తలపెట్టిన కాంగ్రెస్ శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు. డబుల్ బెడ్ రూంలను అందించడంలో జరుగుతున్న జాప్యానికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్లాట్ల నిర్మాణ ప్రాంతంలో వంటా వార్పు కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సమాయత్తమయ్యారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పోలీసులు ఆదివారం ఉదయం ముందస్తుగా మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌ను హౌస్ అరెస్టు చేయడంతో పాటు డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణను అరెస్టు చేసి పోలీసు ట్రైనింగ్ సెంటర్‌కు తరలించారు. అనంతరం నిరసన మిగతా 5లో..

## ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు



ఇల్లంతకుంట, జులై 9 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంత కుంట మండలం సోమారంపేటలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాల మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి రమణారెడ్డి, గ్రామ సర్పంచ్ కాచం శ్రీనివాస్ రెడ్డిలు బోనాల జాతరలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు బోనం ఎత్తుకుని ఊరేగింపుగా అమ్మవారి దేవాలయానికి వెళ్లి బోనాలు సమర్పించి పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం వితరణ




ఇల్లంతకుంట, జులై 9 ( మనం న్యూస్): ఇటీవల మరణించిన అనంతగిరి గ్రామానికి చెందిన బట్టు ముత్తయ్య కుటుంబ సభ్యులను బిటిఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు బెంద్రం తిరుపతి రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి 50 కిలోల బియ్యాన్ని అందించి, కుటుంబానికి బాసటగా ఉంటానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు అల్లెపు సురేష్, అల్లెపు అభి, గజ్జల శ్రీనివాస్,చొప్పరి లక్ష్మణ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు



సిరిసిల్ల టౌన్, జులై 9 (మనం న్యూస్): స్థానిక అభయాంజనేయ సొసైటీ ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల కార్యక్రమాన్ని ఆదివారం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి నుంచి మహిళలు బోనాలతో డప్పుచప్పుళ్లు, శివ సత్తుల పూనకాలు, బైండ్లవారి నత్యాల మధ్య పోచమ్మ తల్లి ఆలయం వరకు ప్రదర్శనగా తరలివెళ్లారు. అనంతరం అమ్మవారికి బోనం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు బొల్లి రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి ఎల్లారెడ్డి, కోశాధికారి చంద్రశేఖర్, సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, శ్యామ్, శ్రీనివాస్,రత్నాకర్, కరుణాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, దేవేందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మగడ్డలో ఘనంగా పోచమ్మ బోనాలు

2జగిత్యాల, జులై 9 (మనం న్యూస్): జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం పోచమ్మ బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పలు వార్డుల్లోని మహిళలు పోచమ్మతల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. జగిత్యాల మైసమ్మగడ్డ విద్యానగర్ వాసులు ప్రతి ఏటా ఆషాడమాసంలో గ్రామాదేవతలైన పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించిన పిదప మైసమ్మ, లక్ష్మీ దేవి తదితర దేవతలకు ఓడిబియ్యం పోసి ప్రత్యేక పూజలు చేస్తారు. ఇందులో భాగంగా ఆదివారం మైసమ్మగడ్డ విద్యానగర్ వాసులు డీజేలు, డప్పు చప్పుళ్ల తో ఇంటింటికి వెళ్లి మహిళలు భక్తి శ్రద్ధలతో వండి, పసుపు, కుంకుమలు, వేప కొమ్మలతో అందంగా అలంకరించిన బోనాలను ఎదుర్కొని వచ్చి ఒక్కచోటకు చేర్చారు. అనంతరం అక్కడినుండి మహిళలంతా బోనాలు నెత్తిన పెట్టుకొని నృత్యాలతో విద్యానగర్ నుండి అన్నపూర్ణ చౌరస్తా మీదుగా పోచమ్మవాడలో కొలువై ఉన్న పోచమ్మతల్లికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోగ శ్రావణి, స్థానిక కౌన్సిలర్ పద్మలు మహిళలతో కలిసి బోనమెత్తారు. బోనాల ఉత్సవంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్లు పాల్గొనగా నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ ఎంపిపి పాలెపు రాజేంద్ర ప్రసాద్, రామాలయం చైర్మన్ కాశెట్టి తిరుపతి, నంచర్ల సింగిల్ విండో చైర్మన్ మంత్రి వేణుగోపాల్, మాజీ సర్పంచ్ అమిరిశెట్టి మల్లారెడ్డి, సింగారావు, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, మోటల సాయిలు, బొడ్డు మల్లయ్య, చిన్నారెడ్డి, నిర్వాహకులు మోటల కృష్ణ, తాండ్ర సురేందర్,బల్గూరి



రాజేశ్వర్ రావు, సత్యం గౌడ్,వేముల ప్రభాకర్ రెడ్డి, బట్టపెల్లి రాజేందర్, చుక్క వేణుగోపాల్,ఎన్నం నర్సింహారెడ్డి, సామ మోహన్ రెడ్డి, దేశవేణి శంకర్, తిర్మల్ రావు, అత్తినేని శంకర్, జంగిలి గంగాధర్, శ్రీనివాస్ రావు, చిరంజీవి, సిద్ధం మురళి, శ్రీపతి తిరుపతి, జంగిలి ధర్మేందర్, చిర్నెని శేఖర్, సజ్జనం గంగాధర్, భీష్మాచారి, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



## తిమ్మాపూర్‌లో ఘనంగా పోచమ్మ బోనాలు

తిమ్మాపూర్, జులై 9 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఆదివారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున డప్పు చప్పుళ్ళ మధ్య బోనాలతో ర్యాలీగా వచ్చి గ్రామ దేవతకు నైవేద్యం పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఎంపిపి కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆషాడ మాసంలో ప్రతి ఏటా పోచమ్మ బోనాలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. మండలంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడి పంటలతో విలసిల్లాలని గ్రామ దేవతకు మొక్కుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మహాత్మ నగర్ గ్రామ సర్పంచ్ జక్కని శ్రీవాణి రవీందర్, మొగిలిపాలెం సర్పంచ్ మోరపల్లి సుస్మిత రమణారెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షులు ఎడ్ల ప్రభాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు ఎడ్ల జోగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఓరుగంటి సంతోషరెడ్డి, కోశాధికారి వావిలాల అంజిరెడ్డి, ఉపాధ్యక్షులు కేతిరెడ్డి అంజిరెడ్డి, రామిడి జగ్గారెడ్డి, కార్యవర్గ సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి, పిఎంపిల సంఘ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



మెట్‌పల్లి, జులై 9 (మనం న్యూస్): మండలంలోని వెల్లుల్ల గ్రామ శివారులో నిర్మించనున్న ఆర్ఎంపి, పిఎంపిల అసోసియేషన్ రూరల్ సంఘ భవనానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆదివారం శంకుస్థాపన చేశారు. అనంతరం భవనానికి మంజూరైన ఐదు లక్షల రూపాయల ప్రొసీడింగ్ లెటర్ ను వారికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ భవనానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని ప్రొసీడింగ్ లెటర్ అందించినట్లు, నిర్మాణ పనులు కొనసాగుతున్న క్రమంలో మరిన్ని నిధులు మంజూరు చేయించనున్నట్లు తెలిపారు. అనంతరం అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యాసాగర్ రావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు బండి శంకర్, జిల్లా గౌరవ అధ్యక్షులు గాజంగి రాజమల్లయ్య, ప్రధాన కార్యదర్శి జొగ నరసయ్య, క్యాషియర్ కాషా గౌడ్, ఎంపిపి మారు సాయిరెడ్డి, నాయకులు గూడూరు తిరుపతి, ఆకుల లింగారెడ్డి, కిషన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డెమొక్రటిక్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

కరీంనగర్ కలెక్టరేట్, జులై 9 (మనం న్యూస్): డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని స్థానిక టిటిఎల్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మాసం రత్నాకర్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని జర్నలిస్టులకు అక్రిడిటేషన్‌తో సంబంధం లేకుండా ఇళ్ల స్థలాలు, రెండు పడక గదుల గృహాలు, పిల్లలకు ఉచిత విద్యా, వైద్యం అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఈ నెల చివరి వారంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలైన రాజన్న సిరిసిల్ల జిల్లా, పెద్దపల్లి, జగిత్యాల, కరీంనగర్ ప్రాంతాల జర్నలిస్టులతో కలిసి ' జర్నలిస్టుల మహా గర్జన' కార్యక్రమాన్ని నిర్వహించాలని సమావేశంలో తీర్మాణించారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్రప్రధాన కార్యదర్శి కొంతం యాదిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుకుల అనంత రెడ్డి, కోల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి కొప్పుల బుచ్చి రాములు,సదానందం, మహర్షి మల్లయ్య, దార మధు, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శితిరుపతి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కరీం, జాతీయ పిఆర్ఓ సిద్ధూ బాత్రాజ్, శాంత కుమార్ శ్రీకాంత్,



# ఉపాధ్యాయ వృత్తి ఎనలేనిదీ



## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీన్ రెడ్డి
## ఘనంగా తపస్ గురువందనం

పెద్దపల్లి, జులై 09 (మనం ప్రతినిధి): ప్రపంచంలో అత్యంత పవిత్రమైది ఉపాధ్యాయ వృత్తేనని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీన్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువందనం కార్యక్రమాన్ని స్థానిక వైశ్య భవన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఏవీన్ రెడ్డి మాట్లాడుతూ పూర్తిస్థాయి మౌళిక వసతులు లేకున్నా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న గురువులను సన్మానించుకోవడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాల మౌళిక వసతుల కోసం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం శాసనమండలి లోపల, బయట తనవంతు కృషి చేస్తాన న్నారు. ఎనిమిది ఏళ్లుగా ఉపాధ్యా పదోన్నతులు, ఐదు ఏళ్లుగా బదిలీలు లేవని గుర్తుచేశారు. ప్రభుత్వం తక్షణమే పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ వి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థి సర్వతోముఖి అభివృద్ధికి నైతిక విలువలు పెంపొం దించడానికి కృషి చేయాలన్నారు. ప్రధానవక్త జిన్నా సత్యనారాయరెడ్డి మా ట్లాడుతూ అన్ని వృత్తులలో పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న మనం వన్నెతెచ్చే విధంగా నైతిక విలువలతో నడుచుకొని పేద విద్యార్థులకు విద్యతో పాటు సలహాలు సూచనలు ఇస్తూ వారిని ఉన్నత శిఖరాలు అందిరోహించేలా కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బండి రమేష్, జిల్లా అధ్యక్షులు ము స్నుల సునీల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దుగ్యాల శ్రీనివాసరావు,రాష్ట్ర బాధ్యులు గిరిధర్ రెడ్డి, కనకయ్య, శ్రీనివాస్, మండల విద్యాధికారులు సురేందర్, రాజయ్య, సంపత్‌రావు, చాయ దేవి, కవిత జిల్లా సభ్యులు పాల్గొన్నారు.






## శుద్ధజల కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే



పెద్దపల్లి, జులై 09(మనం ప్రతినిధి): మండలంలోని కొత్తపల్లి గ్రామం లో ఆదివారం దళిత కాలనీల వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శుద్ధజల కేంద్రాన్ని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు దళిత నాయకులు డప్పు చప్పుళ్లతో ర్యాలీగా వెళ్లి స్వాగతం పలికారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శుద్ధమైన మంచినీరు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, ఈకాలనీలో ప్రజలందరూ తమ ఆరోగ్యమే ముఖ్యమని అన్నారు. ఎంత డబ్బు ఉన్నాలేకున్నా ఆరోగ్యం మంచిగా ఉండాలని అన్నారు. శుద్ధనీరు కోసం ఈకాలనీలో ప్రజలందరూ తమకు తామే ప్రతి ఇంటికి కొంత తమ తమ శక్తికొలది డబ్బులు కూడబెట్టి శుద్ధజలం కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోని ప్రారంభోత్సవం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామంలో 45లక్షల సీసీ రోడ్లు నిర్మా ణం కోసం కేటాయించినట్లు తెలిపారు. 37రైల్వే గేటు మూసి వేయడం వలన ప్రజలకు ఇబ్బందులు ఉన్నాయని తెలుపడంతో పుట్ పాత్ ఏర్పా టు చేసేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే దళిత కాలనీలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని, తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు రైతుభీమా కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ ప్రవేశపెట్టిం దని గుర్తు చేశారు. పెద్దపల్లి నుండి కొత్తపెల్లి మీదుగా ఓదెల వరకు 36కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణంకు నిధులు వచ్చాయని అన్నారు. ఈకార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్, సింగిల్ విండో చైర్మన్ మాదిరెడ్డి నర్సింహరెడ్డి, సర్పంచ్ సత్యం, ఎంపీటీసీ సాయికృష్ణ,గ్రామ అధ్యక్షుడు కలవేనసతీష్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి ప్లీనరీని విజయవంతం చేయాలి
### బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ రవిగౌడ్



సిరిసిల్ల అర్బన్, జులై 9 (మనం న్యూస్): పది వేల మంది బిసి ప్రతినిధులతో ఈ నెల 15వ తేదీన నిర్వహించనున్న బిసి ప్లీనరీని విజయవంతం చేయాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ కంచర్ల రవిగౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బిసి భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసి రాజకీయ ప్లీనరీ నిర్వహణతో తెలంగాణలో రాజకీయాలను శాసించబోతున్నామన్నారు. బిసిల రాజకీయ భవిష్యత్తు దశా దిశా చర్చించనున్న ఈ సమావేశంలో బిసి వర్గాలకు చెందిన మేధావులం దరూ హాజరుకానున్నట్లు తెలిపారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల్లో అగ్రకులాల వారికే పార్టీ పగ్గాలు అప్పగిస్తున్నారని, ఇంతకాలం బిజెపిలో రాష్ట్ర అధ్యక్షునిగా బిసి నేత బండి సంజయ్‌ని సైతం తప్పించి మళ్లీ అగ్రకులాలకు అప్పజెప్పడం దురదృష్టమన్నారు. రాజకీ యంగా, విద్యాపరంగా బిసిలకు జరుగుతున్న అన్యాయంపై ఈ సమావేశంలో చర్చించను న్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ప్లీనరీలో రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిసి విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు మట్ట నరేష్, నాయకులు నవీన్, జగన్, అల్లే నిరాజ్, ఎల్లె చింటూ, కోడి రోహిత్, సాయి, ఎండి.సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో వేతనాలు, పెన్షన్లు అందించరా..?
### బిజెపి విశ్రాంత ఉపాధ్యాయ, ఉద్యోగుల సెల్ రాష్ట్ర కో-చైర్మన్ లక్ష్మారెడ్డి



కరీంనగర్, జులై 9 (మనం న్యూస్): ముఖ్యమంత్రి కెసిఆర్ పదే పదే ప్రకటించుకుం టోన్న బంగారు తె లంగాణలో ఉద్యో గుల వేతనాలు, విశ్రాంత ఉద్యోగుల కు పెన్షన్లు సకా లంలో అందించక పోవడం విడ్డూరం గా ఉందని బిజెపి విశ్రాంత ఉపాధ్యా య, ఉద్యోగులసెల్ రాష్ట్ర కో-చైర్మన్ నరహరి లక్ష్మారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగుల జీతాలు, రిటైర్డు ఉద్యోగుల పెన్షన్లు మొదటి తారీకున రావడం రాష్ట్రంలో పెద్ద జోక్ గా మారిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఉపాధ్యాయుల వేతనాలు, రావలసిన బకాయిలు, జిపిఎఫ్ లోన్లు ఇవ్వడంలో రాష్ట్ర సర్కార్ విఫలమైందని, అప్పులు తేలేనిదే జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో ఏ వర్గం వారు సంతోషంగా లేరని, ఈ రోజు వరకు పెన్షనర్లకు వేతనాలు రాలేదని ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు, కేంద్రాన్ని తిట్టడం తప్ప ప్రజల బాగోగులు పట్టించుకున్న పాపాన పోవడం లేదని ఆయన విమర్శించారు. ఏ ముఖం పెట్టుకుని ఓట్లను అడుగుతారని బిజెపిపై విమర్శలకు పాల్పడుతోన్న బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు రాష్ట్రంలోని ఇంతటి దరిద్రపు పాలన గురించి ఏం జవా బిస్తారని లక్ష్మారెడ్డి ప్రశ్నించారు.

### హుజురాబాద్ జిల్లా ఏర్పాటు కోసం
## పోరాటం సాగిస్తాం
### బిఎస్పీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంజయ్‌కుమార్



హుజురాబాద్ రూరల్, జులై 9 (మనం న్యూస్): హుజురాబాద్ జిల్లా ఏర్పాటు కోసం బిఎస్పీ ఆధ్వర్యంలో పోరాటం సాగించనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జక్కని సంజయ్ కుమార్ తెలిపారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్న జిల్లాల ఏర్పాటు వల్ల పరిపాలన సౌలభ్యం పెరుగుతుందని, ప్రజలకు అన్ని సౌకర్యాలు అందుతాయన్నారు. హుజురాబాద్ జిల్లా కోసం గతంలో పోరాటం జరిగినప్పటికీ అది ఏర్పాటు కాలేదన్నారు. కేవలం నాయకుల స్వార్థాల కారణంగా జిల్లా ఏర్పాటు కాలేదని వ్యాఖ్యానించారు. హుజురాబాద్ ప్రాంతాన్ని మహాత్మ జ్యోతిబాపూలే పేరిట జిల్లాను ఏర్పాటు చేసే వరకు పోరాటం సాగిస్తామని సంజయ్‌కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో బిఎస్పీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ బండారి సదానందం, జిల్లా కార్యదర్శి ఆరేపల్లి మొగులయ్య, జిల్లా మహిళా కన్వీనర్ మిడిదొడ్డి స్వప్న, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఈద్నూర్ రమేష్, కోశాధికారి కూరపాటి రామచంద్రం, జిల్లా ఈసీ నెంబర్ పెరిక శ్రీనివాస్, మండల అధ్యక్షులు రామ్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు సంధ్యల వెంకన్న, రాచపల్లి రమేష్, శ్రీకాంత్, కరుణ, అలీ తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ మృతికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి

## తీగల వంతెనపై ఉన్న శ్రద్ధ ఆర్వోబిపై ఎందుకు లేదు..?

## బిజెపి పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ ప్రవీణ్ రావు



కరీంనగర్, జులై 9 (మనం న్యూస్)‌: కరీంనగర్ పట్టణం తీగలగుంటపల్లిలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ అలసత్వం, నిర్లక్ష్యం కారణంగానే వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామానికి చెందిన భూపెల్లి విజయ్ మృతి చెందినట్లు బిజెపి కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ఆరోపించారు. విజయ్ గుండెపోటుకు గురై కరీంనగర్ ఆసుపత్రికి తరిస్తున్న క్రమంలో రైల్వే గేటు పడడంతో పరిస్థితి విషమించి మృతి చెందాడని పేర్కొన్నారు. ఆదివారం కరీంనగర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తీగలగుట్టపల్లి ఎల్ సి నం.18 వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు కేంద్ర ప్రభుత్వం 154 కోట్ల నిధులతో నిర్మాణానికి మోక్షం కలిగించినా, రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణ పనులకు మోక్షం కలిగించే పరిస్థితుల్లో లేదన్నారు. 9ఏళ్లుగా రాష్ట్రంలో అధికారంలో కొనసాగుతున్న కేసీఆర్ ప్రభుత్వం ఆర్ఓబి నిర్మాణం చేయాలనే ఆలోచన, ప్రయత్నాలు ఏనాడు చేయలేదన్నారు. కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆర్ఓబి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి సారించి, అందుకోసం తగిన ప్రయత్నాలు చేశారని తెలిపారు. తీగలగుట్టపల్లి ప్రాంతంలో రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఎంపీ బండి సంజయ్ కుమార్ పలుమార్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రికి, సంబంధిత అధికారులకు చేసిన విజ్ఞప్తులకు స్పందించిన కేంద్ర ప్రభుత్వం లోగడ నే తీగలగుట్టపల్లి ప్రాంతంలో 100 కోట్ల రూపాయల నిధులతో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వాటా భాగస్వామ్యంతో చేపట్టడానికి కావలసిన అన్ని అనుమతులనుమంజూరు చేసిందన్నారు. ఆర్ఓబి నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం తన వాటా నిధులను గత ఏడాది మంజూరు చేసినా, రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులను రిలీజ్ చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆర్ఓబి ఆర్ఓబి అంచనా వ్యయం నేడు154.74 కోట్లకు పెరిగిందన్నారు. తీగలగుట్టపల్లి ప్రాంతంలో రోడ్ ఓవర్ బ్రిడ్జి లేకపోవడంతో అనునిత్యం ఇక్కడి ప్రాంతం మీదుగా ప్రయాణం చేసే వాహనదారులు, ప్రజలు, ముఖ్యంగా ఆసుపత్రులకు వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి లేని కారణంగా ముఖ్యమైన ఈ రహదారి గుండా ప్రయాణం చేసే అనారోగ్య బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని, ప్రాణాలు గాలిలో కలిసిపోతున్న ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండడం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి తీగల వంతెన నిర్మాణంపై ఉన్న శ్రద్ధ ఆర్ఓబి నిర్మాణంపై లేదని విమర్శించారు. ఆర్ఓబి నిర్మాణ పనులపై రాష్ట్ర ప్రభుత్వం నేటికీ తగిన కార్యాచరణ చేపట్టకపోవడం,సమీక్ష చేయకుండా పనులపై అలసత్వం, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఓబి నిర్మాణంపై తన నిర్లక్ష్య వైఖరిని మార్చుకోవాల్సిన అవసరం ఉందని, పూర్తిస్థాయి కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్న నిర్మాణ పనులకు సహకరించి, పనులు తక్షణం ప్రారంభించడానికి బిఆర్ఎస్ ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఘనంగా పోచమ్మ బోనాలు

సిరిసిల్ల టౌన్, జులై 9 (మనం న్యూస్)‌: స్థానిక అభయాంజనేయ సొసైటీ ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల కార్యక్రమాన్ని ఆదివారం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి నుంచి మహిళలు బోనాలతో డప్పుచప్పుళ్ల, శివ సత్తుల పూనకాలు, బైండ్లవారి నత్యాల మధ్య పోచమ్మ తల్లి ఆలయం వరకు ప్రదర్శనగా తరలివెళ్లారు. అనంతరం అమ్మవారికి బోనం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు బొల్లి రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి ఎల్లారెడ్డి, కోశాధికారి చంద్రశేఖర్, సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, శ్యామ్, శ్రీనివాస్,రత్నాకర్, కరుణాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, దేవేందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్నాను విజయవంతం చేయాలి

## మండల గౌడ సంఘం అధ్యక్షులు తిరుపతిగౌడ్



చిగురుమామిడి, జులై 9 (మనం న్యూస్)‌: గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ వద్ద నిర్వహిం చనున్న ధర్నా కార్యక్రమానికి మండలంలోని గీతకార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని మండల గౌడ సంఘం మండల అధ్యక్షులు తాళ్లపల్లి తిరుపతి గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి గీత కార్మికునికి ద్విచక్ర వాహనం సేఫ్టీ మోకు ఇవ్వాలని, బిసి కులవృత్తి దారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న లక్ష రూపాయల ఆర్థిక సహాయం గీత వృత్తిదారులకు వర్తింపజేయాలని, రాష్ట్రవ్యాప్తంగా నీరా కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా గౌడ యువతి యువకులకు తాటి, ఈత ఉత్పత్తుల శిక్షణ ఇప్పించి, చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి రుణాలు అందించాలని, ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమిని కేటాయించాలని, దళిత బంధు మాదిరిగా గీత బంధు ప్రకటించాలని తిరుపతి డిమాండ్ చేశారు.

# పోతిరెడ్డిపేట ఆటో యూనియన్ అధ్యక్షులుగా రాజు



హుజురాబాద్ రూరల్, జులై 9 (మనం న్యూస్)‌: పోతిరెడ్డి పేట ఆటో యూ నియన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులుగా బత్తిని రాజు, ఉపాధ్యక్షులుగా శ్రీరాముల వెంకటేష్, గౌరవ అధ్యక్షులుగా సర్వర్, కోశాధికారిగా నేరెళ్ల అనిల్ ,కార్యవర్గ సభ్యులుగా సిహెచ్ రాకేష్ ,రాజయ్య ,బిక్షపతి, గోపాలరావు ,రాకేష్ ,శ్రీధర్ ,రమేష్, రాజకుమార్, తిరుపతి ,సమ్మయ్య లను నియమించినట్లు ప్రధాన కార్యదర్శి ఎర్ర కుమార్ తెలిపారు.

# పద్మశాలి యువజన సంఘం నూతన కార్యవర్గం



కొత్తపల్లి, జులై 9 (మనం న్యూస్)‌: కొత్తపల్లి పట్టణ పద్మశాలి యువజన సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా వేముల సాగర్, ఉపాధ్యక్షులుగా బోగ కార్తీక్, కట్ల కిరణ్ , దూస రమణ, బైరి రాజు, ప్రధాన కార్యదర్శిగా దూససాగర్, కోశాధికారిగా కట్ల గణేష్, ప్రచార కార్యదర్శిగా బైరి శశి, సంయుక్త కార్యదర్శిగా శంకర్ మహేష్, గుండేటి శ్రీకాంత్, కార్యనిర్వాహణ కార్యదర్శిగా మహేష్, హరిబాబు, మచ్చ శివకుమార్, తుమ్మ సాయి కిరణ్, సహాయ కార్యదర్శిలుగా సిరిపురం లక్ష్మీకాంతం, మచ్చ గణేష్, కార్యవర్గ సభ్యులుగా వాసాల తేజ, జడల వీరస్వామి, మిట్టపల్లి విష్ణుసాయి, దామరశెట్టి రాకేష్, దూస వెంకటేష్, కట్ల మహేష్, దాసరి రాకేష్ , స్వర్గం హేమంత్, కమటం రమేష్, శ్రీపతి నవీన్, ఆడెపు రాజు లు ఎన్నికయ్యారు.

# పద్మశాలి సేవా సమాజం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



కొత్తపల్లి, జులై 9 (మనం న్యూస్)‌: కొత్తపల్లిలోని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సేవా సమాజం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సలహాదారుగా కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, ముఖ్య సలహాదారుగా వాసాల రమేష్, గౌరవాధ్యక్షులుగా రుద్ర రాజేశం, మార్కండేయ గుడి కమిటీ అధ్యక్షుడిగా అనుమల్ల సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులుగా స్వర్గం నరసయ్య ,భోగ మునిందర్, నడిమెట్ల రాజు, గుండేటి విశ్వనాథం ,సర్గం శంకరయ్య, నంద్యాల శ్రీనివాస్, బోగ రంజిత్, మెరుగు మల్లేశం, గుల్లపల్లి మల్లికార్జున్, సామల శ్రీనివాస్, సుంకె చంద్రయ్య, బొద్దుల శ్రీనివాస్, ఎలగందల ఉమాశంకర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి అద్యక్షుడు కమటం రాజేశం అధ్యక్షతన కార్యవర్గము,పట్టణ పద్మశాలి సంఘ సభ్యులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ గుడి అభివృద్ధి కోసం లక్ష రూపాయల విరాళం అందజేయగా, అనుమండ్ల రాజమల్లు 25 వేల రూపాయలు, నడిమెట్ల రాజు 50వేలు, శ్యామల శ్రీనివాస్ 25 వేల రూపాయలను అందించారు.

# పెరిక సంఘం మండల నూతన కార్యవర్గం



చిగురుమామిడి, జులై 9 (మనం న్యూస్)‌: పెరిక కుల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గాండ్ల చంద్రశేఖర్ చిగురుమామిడి మండల పెరిక కుల సంఘం నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ముదిమాణిక్యం గ్రామంలో ఆదివారం పెరిక కుల సంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులుగా చింతం మహేందర్, గౌరవాధ్యక్షులుగా పోతరాజు మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా చింతం మహేందర్, కోశాధికారిగా చింతం వెంకటేష్ ,ఉపాధ్యక్షులుగా పోతరాజు తిరుపతి,బోడకుంట మల్లేష్, కార్యనిర్వాహక కార్యదర్శిగా బోడకుంట మహిపాల్, ప్రచార కార్యదర్శిగా పోతరాజు మునిందర్, కార్యదర్శిగా చింతం మల్లేశం, కార్యవర్గ సభ్యులుగా బొట్టు శ్రీనివాస్ ,బోడకుంట నరేష్,అచ్చ రాజు,చింతం సుధాకర్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా పెరిక సంఘం ప్రధాన కార్యదర్శి బసవ వెంకన్న ,కార్యనిర్వాహక కార్యదర్శి మార్త వేణుగోపాల్, కోశాధికారి ముద్దసాని సంపత్, ఉపాధ్యక్షులు అచ్చ రవీందర్,పెట్టం సంపత్,యూత్ నాయకులు అచ్చ సురేష్ ఇతర కార్యవర్గ సభ్యులు,కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కాం(గ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు



కొత్తపల్లి, జులై 9 (మనం న్యూస్)ః డబుల్ బెడ్ రూంలను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తోందని నిరసిస్తూ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ అధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు చింతకుంటలోని డబుల్ బెడ్ రూంల వద్ద ఆందోళన చేపట్టేందుకు పిలుపునివ్వగా ఆదివారం ఉదయం కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు.

## డబుల్ బెడ్‌రూంల వద్ద నిరసనకు యత్నించిన కాంగ్రెస్ నాయకుల అరెస్టు

మొదటి పేజీ తరువాయి..

కార్యక్రమ ప్రదేశానికి వెళ్లిన నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసిన పోలీసులు సిటిసి తరలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, సమద్ నవాబ్, ఎండి తాజ్,శ్రవణ్ నాయక్, పులి ఆంజనేయులు, కొరివి అరుణ్ కుమార్, వెన్న రాజమల్లయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కమ్రొుద్దిన్, ఎస్ఏ మోసిన్, కుర్ర పోచయ్య, లింగం పల్లి బాబు, షబానా మహమ్మద్, ఊరడి లత, ముల్కల కవిత, జ్యోతి రెడ్డి, బత్తినీ చంద్రయ్య, బాలబద్రీ శంకర్, నేహాల్ అహ్మద్, మెతుకు కాంతయ్య, దన్న సింగ్, దీకొండ శేఖర్, మామిడి సత్యనారాయణ రెడ్డి,తమ్మడి ఎజ్రా తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి



జమ్మికుంట, జులై 9 (మనం న్యూస్): ఎలాంటి పర్యావరణ అనుమతులు లేకుండా మానేరు తీరం వెంబడి ఇష్ట రీతిన ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని వెంటనే అక్రమ రవాణాలను అరికట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం జమ్మికుంటలోని స్థానిక పాత రామకృష్ణ స్కూల్ ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మానేరు పరివాహక ప్రాంతం నుండి పర్యావరణ, ప్రభుత్వ అనుమతులు లేకుండా ట్రాక్టర్ల ద్వారా రోజుకు 2వేల నుండి 3వేల ట్రిప్పులు ఇసుక అక్రమ రవాణా జరుగుతుందన్నారు. అక్రమ రవాణాను అరికట్టాల్సిన మైనింగ్ రెవెన్యూ పోలీస్ శాఖలు పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులను ఖాతరు చేయకుండా పాలకవర్గ పార్టీ ప్రజా ప్రతినిధి, అధికారుల అండదండలతో కోట్లాది రూపాయల ప్రభుత్వ సహజ వనరు అయిన ఇసుకను అక్రమంగా దోచుకుంటున్నారని వారిపై వెంటనే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాలుగు రోజుల్లోగా ఇసుక అక్రమ రవాణా దారులపై చర్యలు తీసుకోకపోతే సిపిఎం శ్రేణులు అడ్డుకునీ అధికారులకు అప్పగిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం జోన్ కమిటీ సభ్యులు కొప్పుల శంకర్, చెల్పూరి రాములు, దండిగారి సతీష్, జక్కుల రమేష్, చల్ల కుమార్, దాసరి మొగిలి, దగడు సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహంకాళమ్మ బోనాలు

చిగురుమామిడి, జులై 9 (మనం న్యూస్)ః చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో మహంకాళి అమ్మకు ఆదివారం బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడప నుండి మహిళలు అమ్మవారికి బోనాలు తీసుకొని డప్పు చప్పులతో గ్రామ శివారులోని మహంకాళి అమ్మ ఆల యానికి చేరుకొని అమ్మ వారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. వర్షాలు సమృద్ధిగా కుర వాలని పంటలు బాగా పండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గూళ్ళ బాలయ్య కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్ కుమార్, కాంతాల రాజేందర్ రెడ్డి,ముదిరాజ్ సంఘం సొసైటీ అధ్యక్షుడు గుళ్ళ బాలయ్య,గుళ్ళ వెంకటేశం, పిల్లి రమేష్, గుల్ల ప్రసాద్,దామా శ్రీనివాస్,గూళ్ల రాజు, పిల్లి తిరుపతి, అన్నవేణి రవీందర్, పిల్లి శ్యామ్,వరికోలు అంజి సురేష్, కంది మహేందర్,పిల్లి రమేష్, పిల్లి వీరయ్య, గుళ్ల రాజయ్య, వరికోలు రవీందర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హరిహరనగర్‌లో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు



కరీంనగర్ కలెక్టరేట్, జులై 9 (మనం న్యూస్)ః కరీంనగర్ లోని హరిహరనగర్‌లో ఆదివారం పోచమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున డప్పు చప్పుళ్ళ మధ్య బోనాలతో ప్రదర్శనగా వచ్చి గ్రామ దేవతకు నైవేద్యం పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ కోలా భాగ్యలక్ష్మి ప్రశాంత్, నాయకులు జక్కుల జగన్మో హన్, కనకం అమర్ బాబు, ముద్రగడ మురళీకృష్ణ, కోట రాజమౌళి, విష్ణు, సంపత్, అంజన్న లతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.


మనం కావలెను
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

కరీంనగర్ జిల్లా : సైదాపూర్, గంగాధర, గన్నేరువరం, హుజురాబాద్ ఆర్.సి. రామడుగు
పెద్దపల్లి : పెద్దపల్లి టౌన్ & రూరల్, జూలపల్లి, పాలకుర్తి, అంతర్గాం, గోదావరిఖని టౌన్, జ్యోతినగర్, రామగుండం, 8 ఇన్ క్లైయిన్ కాలని, కమాన్‌పూర్
మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
రాజన్న సిరిసిల్ల : వేములవాడ (ఆర్.సి), వేములవాడ టౌన్ & రూరల్, కోనారావుపేట, రుద్రంగి, చందుర్తి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట.
జగిత్యాల : జగిత్యాల టౌన్ & క్రైమ్, మేడిపెల్లి, కోరుట్ల రూరల్, ఇబ్రహీంపట్నం, గొల్లపల్లి, సారంగాపూర్, మల్యాల, కొడిమ్యాల

- Friends Digitals, KNR - 7989030554

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.
పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076